

గోవిందరావుపేట : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ హరిబాబు



మంగపేట : బుచ్చంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **జడ్పీటీసీ హరిబాబు**
- **బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం**

గోవిందరావుపేట, అక్టోబర్ 30 : ములుగు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పని చేయాలని జడ్పీటీసీ తుమ్మల హరిబాబు సూచించారు. మండలంలోని బుస్సాపురం గ్రామంలో సోమవారం సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం గ్రామ అధ్యక్షుడు బండపెల్లి కేదారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లి ఓటు అడగాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని అన్నారు. ప్రతీ కార్యకర్త సమన్వయంగా పనిచేస్తూ బడే నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యుడు పన్నింటి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎస్ సాయికుమార్, సర్పంచ్ సింగం శ్రీలత, నాయకులు నర్సింహానాయక్, కరుణాకర్, పృథ్వీరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### మంగపేటలో..

మంగపేట : మండలంలోని బుచ్చంపేట, చెరుపల్లి, బోరునర్సాపురం, అకినేపల్లి మల్లారం తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల వ్యాప్తంగా బృందాలుగా ఏర్పడి ఇంటింటా ప్రచారం చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయా వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే నాగజ్యోతిని గెలిపిస్తాయని, కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి రాజూయాదవ్, చిట్టిమల్ల సమ్మయ్య, సహకార సంఘం డైరెక్టర్ రజిత, వెంకటమల్లు, యాకయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

### నేటి ప్రచారాన్ని విజయవంతం చేయాలి

గోవిందరావుపేట : బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం మండలంలో నేడు నిర్వహించే ప్రచార ర్యాలీని విజయవంతం చేయాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు కోరారు. సోమవారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మేడారం నుంచి పలు గ్రామాల్లో ప్రచారం చేసినట్లు తెలిపారు. నేడు మచ్చాపూర్ నుంచి పస్రా వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్‌ఎస్ నాయకులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సాయిబాబు, సమన్వయ కమిటీ సభ్యుడు సురేందర్, నర్సింహానాయక్ పాల్గొన్నారు.

### కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు, పార్టీ శ్రేణులు సోమవారం గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, బుట్టాయిగూడెంలో సీనియర్ నాయకుడు కావిరి చిన్నికృష్ణ పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

## ప్రజావాణి వినతులు వెంటనే పరిష్కరించాలి

ములుగు టౌన్, అక్టోబర్ 30 : ప్రజావాణి వినతులు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణుగోల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకన్నతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన వినతులపై వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 26 దరఖాస్తుల్లో కొన్నింటిని సత్వరమే పరిష్కరించి మిగతా వాటిని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అప్పయ్య, ఇరిగేషన్ డీఈ అప్పలనాయుడు, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మణ్, పశుసంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి అరవింద్‌రెడ్డి, మేనేజర్ రాములు, డిప్యూటీ సీఈవో రమాదేవి పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ఎమ్మెల్సీ మధుసూదన్

## బీఆర్‌ఎస్ ఎన్నికల కన్వీనర్ల నియామకం

వాజేడు, అక్టోబర్ 30 : వాజేడు, వెంకటాపురం మండలాల బీఆర్‌ఎస్ ఎన్నికల కన్వీనర్లను సోమవారం నియమించారు. కన్వీనర్‌గా బోదెబోయిన బుచ్చయ్య, కో కన్వీనర్‌గా గోడవర్తి నర్సింహమూర్తి పేర్లను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెల్లడించారు. ఏటూరునాగారంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. బీఆర్‌ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రద్దీ

ములుగు రూరల్, అక్టోబర్ 30 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సోమవారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. దసరా సెలవులకు వచ్చిన కుటుంబ సభ్యులు, చుట్టాలు, విద్యార్థులతో గ్రామాల్లో ఇన్ని రోజులు సందడి కనిపించింది. సెలవులు ముగియడంతో వరంగల్, హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు, విద్యార్థులు భారీ సంఖ్యలో ములుగు బస్టాండ్‌కు చేరుకున్నారు. బస్సుల్లో ప్రయాణికులు పోటీ పడి ఎక్కారు. బస్టాండ్, జాతీయ రహదారిపై ప్రయాణికులు బస్సుల కోసం చూస్తూ కనిపించారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

ఏటూరునాగారం, అక్టోబర్ 30 : మండలంలోని ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న నవీన్‌పై కలెక్టర్ ఇలా త్రిపాఠి సస్పెన్షన్ వేటు వేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన పరిధిలో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకపోవడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించగా విచారణ చేపట్టిన అనంతరం సస్పెన్షన్ చేసినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని ఆదేశించారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్, అక్టోబర్ 30 : ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ములుగు డీఎస్పీ రవీందర్ సూచించారు. సోమవారం ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు మండల కేంద్రం నుంచి వెంకటాపూర్ గ్రామం వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని, ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఓటు ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ రంజిత్, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



వెంకటాపూర్‌లో కవాతు చేస్తున్న పోలీసులు

## గుడుంబా కాస్తే కఠిన చర్యలు

### పస్రా ఎస్సై షేక్ మస్తాన్

గోవిందరావుపేట, అక్టోబర్ 30 : గ్రామాల్లో గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పస్రా ఎస్సై షేక్ మస్తాన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే పలు గుడుంబా కేంద్రాలపై దాడి చేసి పలువురిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చల్వాయి, రాంనగర్ గ్రామాల్లో గుడుంబా విక్రయ కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చల్వాయికి చెందిన బత్తుల వెంకుల్, రాంనగర్‌కు చెందిన వాగవత్ లింగమ్మల వద్ద 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- **సిద్ధంగా ఉండాలి**
- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగురూరల్, అక్టోబర్ 30 : ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పీఓ, ఏపీఓ, ఓపీఓలు సమన్వయంతో కలిసి ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, జడ్పీ బాలికలు, బాలుర పాఠశాల్లో అధికారులకు మాస్టర్ ట్రైనర్లతో చేపడుతున్న శిక్షణ 2వ రోజుకు చేరుకున్నది. సోమవారం కలెక్టర్, ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి సందర్శించారు. ఈ మేరకు ఈవీఎం, వీవీ ప్యాడ్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి ? అనేది స్పష్టంగా తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులను నిర్వర్తించాలని సూచించారు. ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్, మృతి చెందిన వారు, తదితర వివరాలను మార్క్ చేయబడి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చే వారి నుంచి మొదటి ప్రాధాన్యత ఎపిక్ కార్డు, 12 రకాల ఇతర ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను వినియోగించవచ్చునని తెలియజేశారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు పోలింగ్ సామగ్రి తీసుకొన్న తర్వాత పోలింగ్ కేంద్రాల్లో కావాల్సిన ఏర్పాట్లను అన్ని పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి ప్రతి విషయాలు బుక్‌లెట్ రూపంలో అందిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ 2వ రోజు శిక్షణలో 382మంది అధికారులు హాజరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పాణిని, సీసీఓ ప్రకాశ్, తహసీల్దార్ విజయభాస్కర్, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ జయదేవ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో పీఓ అంకిత్

## బీఆర్‌ఎస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

మహదేవపూర్, (కాటారం), అక్టోబర్ 30 : బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు రత్న సౌజన్యరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాటారం మండల పరిధిలోని గంగారం బీఆర్‌ఎస్ గ్రామ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షురాలిగా నీలాల రమ్య, ఉపాధ్యక్షులుగా మారుపాక ప్రమీల, నీలాల సారక్క, ప్రధాన కార్యదర్శిగా రాజ పోచక్క, కార్యదర్శిగా నీలాల లక్ష్మి, కోశాధికారిగా మంతెన రమ, కార్యవర్గ సభ్యులుగా మంతెన ముత్తక్క, మారుపాక విజయ, చిట్యాల రాజక్క, లింగమ్మ, నీలాల మమతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, సీనియర్ నాయకులు బొల్లం రజిని, గ్రామ అధ్యక్షుడు నాగరాజు, చిట్యాల కుమార్, సమ్మయ్య, మల్లారెడ్డి, బండం రాజిరెడ్డి, మారుపాక సుదర్శన్, బాపు, నీలాల రాజు, రాజేందర్ పాల్గొన్నారు.



గ్రామ అధ్యక్షురాలికి పార్టీ కండువా కప్పుతున్న సౌజన్యరెడ్డి